www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 16 | శుక్రవారం | 20, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి ॥

# బనకచర్లను అడ్డుకోండి

- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి
- పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి
- ఇచ్ఛంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టీకరణ



**ఢిల్లీ,19 జూన్ (వార్త వేదికసూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్–1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు.

ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్రమంత్రి దృష్టికి సీఎం తీసు కెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ–1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు.

బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు.

జీడబ్ల్యూడీటీ–1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడు తోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసా గిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం–బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్ఛంపల్లి–నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర

మిగతా 2లో..



## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ భేష్!

- సీఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు
- లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న తెలంగాణ, టీబీఐజీసీ ప్రతినిధులు

**న్యూఢిల్లీ,19జూన్ (వార్తవేదికసూర్య):** తెలంగాణ సర్వతోముఖాభి వృద్ధికి ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్–2047 విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్

మిగతా 2లో..



## మూడు రాష్ట్రాల్లో మోడీ రెండు రోజుల పర్యటన

- ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు
- 21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

**న్యూఢిల్లీ,జూన్19(వార్త వేదిక సూర్య):** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యా లయం ప్రకటించింది. బీహార్‌లో పలు

మిగతా 2లో..



## 104 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ

- నియోజకవర్గాల వారీగా కేటాయింపులకు సన్నాహాలు చేయవల్సిందిగా వ్యవసాయశాఖను ఆదేశించిన మంత్రి తుమ్మల
- త్వరలో మహిళసంఘాలకు 381 డ్రోన్ల పంపిణీ
- జొన్న రైతులకు చెల్లించాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలి
- రేపు జరగనున్న CACP దక్షిణ ప్రాంతీయ సమావేశంలో చర్చించాల్సిన విషయాల గురించి దిశా నిర్దేశం చేసిన మంత్రి తుమ్మల
- ఎరువుల సరఫరాపై సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**హైదరాబాద్,19 జూన్ (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో 2025–26కి సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని వెంటనే ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి తుమ్మల


మిగతా 2లో..

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 మంజూరు చేయండి..

### కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**ఢిల్లీ,19 జూన్ (వార్త వేదికసూర్య):** హైదరాబాద్ మెట్రో ఫేజ్–IIకు సత్వరమే అనుమతులు మంజూరుచేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమా వేశమయ్యారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్–II అవసరం ఎంతో ఉందని సీఎం కేంద్ర మంత్రికి తెలియ జేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును

మిగతా 2లో..



## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

### ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్19(వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు మరియు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా

మిగతా 2లో..



## జిల్లా ఎస్పీ ముందు 12 మావోల లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్19(వార్త వేదిక సూర్య):** జిల్లా పోలీసులు, 81 అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధిసంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత సత్ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని, నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు

మిగతా 2లో..







## సెల్‌ఫోనే కీలకం

- సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసిబి
- కుదరదంటున్న మాజీమంత్రి కెటిఆర్
- సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఏసిబి

**హైదరాబాద్,జూన్19(వార్త వేదిక సూర్య):** ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్

మిగతా 2లో..

## ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు పెంపు లేనట్లే..

### ఇతర రాష్ట్రాల్లో ఫీజులపై అధ్యయనం

**హైదరాబాద్,జూన్19(వార్త వేదిక సూర్య):** ఈ విద్యా సంవత్సరం 2025–26 ఇంజనీరింగ్ కాలేజ్‌ల ఫీజు పెంపు లేనట్టే.. పాత ఫీజులనే కొన సాగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫీజుల పెంపు విషయంలో కాలేజీలు ఇచ్చిన రిపోర్టులు, కాలేజీల్లో ఉన్న వసతులై అధ్యయనం చేసేందుకు సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకుంది. గతంలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఇచ్చిన రిపోర్టును స్టడీ చేయాలని ప్లాన్ చేస్తుంది. అన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తరవాతే ఫీజుల పెంపుపై సహేతుకంగా ముందుకు వెళ్లాలని డిసైడ్ అయింది. ఇక, అధ్యయనం చేసి ఫీజులు ఖరారు చేసేందుకు టైమ్ పడుతుంది.. ఆగస్టు 14వ తేదీలోపు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాల్సి ఉన్న నేపథ్యంలో.. పాత




ఫీజులతోనే ప్రస్తుతం ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఇంజ నీరింగ్ కాలేజీలో ఫీజుల నిర్దారణ హేతుబద్ధంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. అప్పటి వరకు ప్రస్తుతం ఉన్నా ఫీజులను కొనసాగించాలని పేర్కొనింది. ఇతర రాష్ట్రాల్లో ఫీజులు ఎలా ఉన్నాయో అనే దానిపై అధ్యయనం చేయనుంది. ఇతర

మిగతా 2లో..

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2
# మంజూరు చేయండి..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.

మెట్రో ఫేజ్-II సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-II ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో మోడీ రెండు రోజుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

(మొదటి పేజీ తరువాయి)

యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి



వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## సెల్‌ఫోనే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పుర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్ ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్టీమ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది .. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది.. చారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది.. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజేయవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్ ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రెండు సార్లు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు.. అయితే ఈ సమయంలో తమకు సహకరించ లేదని ఏసీబీ అధికారులు కోర్టుని ఆశ్రయించే అవకాశం ఉంది.. ?

## 25 వరకు దోస్త్ ప్రవేశాల పొడిగింపు

హైదరాబాద్,జూన్19(వార్త వేదిక సూర్య):
25 వరకు దోస్త్ ప్రవేశాల పొడిగింపు చేపట్టారు. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లకు గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది.

ఈనెల 25 వరకు రిజిస్ట్రేషన్లు, ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ అభ్యర్థన మేరకు గడువు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది.

## జిల్లా ఎస్పీ ముందు 12 మావోల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి మొత్తం 294 మంది దళసభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు3, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియం మెంబర్లు 107, పీఆర్‌సీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్ 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉంది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని, మావోయిస్టుల సమాచారం తెలిసిన్లటైతే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్లలో కానీ లేదా జిల్లా ఉన్నతాధికారులకు కానీ తెలియ జేయాలని, ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో 20 మంది సాయుధదళ సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని, 12 ఆయుధాలను కూడా జప్తు చేశారన్నారు. లొంగిపోయిన వారిలో మడకంరమ అలియాస్ మడా అలియాస్ రఘు, మడకం భీమ అలియాస్ శ్రీకాంత్, పున్నం కవిత, ఓయం లక్క అలియాస్ దినేష్, తాటి భీమ, పొడియం దేవి అలియాస్‌చిలుక, ముచాకి మాసా అలియాస్ సుధీర్, సోడి హుంగి, కోడి దేవ, మడకం కోసా, మడవి పాండు, సోడి ఊర ఉన్నారు.



## తెలంగాణ రైజింగ్
# 2047 విజన్ భేష్!

మొదటి పేజీ తరువాయి..

ప్రశంసించారు. 1997-2007 మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహరచన... వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (TBIGC)ను స్థాపించారు.

భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో ముఖ్యమంత్రి



ఏ.రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌కు తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ముఖ్య అంశాలను తెలియజేస్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సీఎం తెలిపారు.

సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. "భారత్ ఫ్యూచర్ సిటీ," "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ," "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ" వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు.

ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలులో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, TBIGC ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని (Letter of Intent) పరస్పరం మార్చుకున్నారు.

సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఏ.పి.జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, TBIGC ప్రతినిధులు పాల్గొన్నారు.

# 104 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ

(మొదటి పేజీ తరువాయి)

నాగేశ్వర రావు ఆదేశించారు. రైతులకు ఉపయోగకరమైన మరియు డిమాండ్ ఉన్న పరికరాలను గుర్తించి, వాటిని సబ్సిడీపై రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా వ్యవసాయ పనిముట్లు, యంత్రాల కేటాయింపులు జరిపి, సరఫరా చేయాల్సిందిగా ఆదేశించారు.

ఈ పథకంలో సన్న, చిన్న కారు మరియు మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా "నమో డ్రోన్ దీదీ" కింద సరఫరా అయ్యే 381 డ్రోన్లను మహిళా సంఘాలకు అందించాల్సిందిగా సూచించారు. ఈ వానాకాలం సీజన్ కి నెల వారిగా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఎరువులు, రాష్ట్రానికి సరఫరా అయిన ఎరువుల వివరాలు మంత్రికి అధికారులు తెలియజేయగా, సంబంధిత కేంద్ర ప్రభుత్వ విభాగాలతో నిత్యం సంప్రదింపులు జరపుకుంటూ, రాష్ట్రానికి కేటాయించిన ఎరువులు సకాలంలో వచ్చేటట్లు అధికారులు కృషి చేయాలన్నారు.

ఈ విషయంలో ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేంద్ర మంత్రి జెపి నడ్డాకి లేఖ రాయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో జూలై వరకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ప్రస్తుతం ఆగస్టు మాసానికి సరిపడా ఎరువులను తెప్పించడానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొద్దుతిరుగుడు, జొన్న వివరాలు మరియు రైతుల చెల్లింపులపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నడూ లేని విధంగా ఈ సారి 1,55,257 మెట్రిక్ టన్నుల జొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా సేకరించడం జరిగిందని, దీనికి సంబంధించి 91 వేల మెట్రిక్ టన్నులకు గాను రూ. 302 కోట్లను రైతులకు చెల్లించడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

పొద్దతిరుగుడు సంబంధించి 4,333 టన్నులు సేకరించగా, అందుకు సంబంధించిన రూ. 31 కోట్లను రైతులకు చెల్లించడం జరిగిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో అత్యధికంగా 35 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను మాత్రమే మార్క్ ఫెడ్ ద్వారా సేకరించగా, దానికి మూడింతలు మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత సేకరించామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.

వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు నిర్దేశించే వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ యొక్క దక్షిణ ప్రాంతీయ సమావేశాన్ని రేపు హైదరాబాద్, మారిగోల్డ్ హోటల్లో నిర్వహించనున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు.

ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి వ్యవసాయ శాఖ అధికారులు మరియు ప్రతినిధులు పాల్గొని, వారి సూచనలు, సలహాలు తెలియజేయనున్నారని, మన రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా పెరిగిన సాగు ఖర్చులను ప్రతిబింబింప చేసి, రైతులకు ఇచ్చే మద్దతు ధరలను డా. స్వామినాథన్ కమిటీ సిఫారస్‌ల మేరకు CACP కేంద్ర ప్రభుత్వానికి సూచించేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.

## బనకచర్లను అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పాటిల్‌కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**మేం 1500 టీఎంసీలకు**
**వాడుకునేలా అనుమతులు ఇవ్వండి**

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టిప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు.

సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు పెంపు లేనట్లే..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలకు బృందాలను పంపనుంది. అక్కడ ఫీజుల నిర్ధారణ ఎక్స్ పర్ట్ టీమ్స్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించనున్నాయి. కమిటీల రిపోర్ట్ తరవాత గైడ్ లైన్స్ ను ప్రభుత్వం రూపొందించనుంది. ఫీజుల పెంపు క్రైటీరియా, పద్ధతులను నైల్ చేసి అడ్మిషన్స్, ఫీజుల నియంత్రణ కమిటీకి సమర్పించే అవకాశం ఉంది. ఒఈఖీఅ గైడ్ లైన్స్ లో మార్పులు చేర్పులు చేసే ఛాన్స్ ఉంది. ఒఈఖీఅ కూడా ఫీల్డ్ విజిట్ చేసే విధంగా నిబంధనలు మార్చనుంది. కొత్త రూల్స్ ప్రకారం ఫీజుల నిర్ధారణ జరిగే వరకు ప్రస్తుతం ఉన్న ఫీజులనే కొనసాగించాలని నిర్ణయించారు. త్వరలోనే అధికారిక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది. ఫీజుల పెంపు లేకపోతే కొన్ని కాలేజీలు కోర్టు వెళ్లే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఇక, ఫీజుల నిర్ధారణ హేతుబద్ధంగా జరగడం లేదని ప్రభుత్వం వాదిస్తుంది. ఆమోదయోగ్యంగా, వాస్తవాలకు దగ్గరగా ఉండడం లేదని పేర్కొనింది. కొన్ని కాలేజీల్లో 90 శాతం ఫీజు పెంచారు.. ఖర్చు ఎంత అనేదానిపై స్పష్టత ఇవ్వలేదు.. లాభాపేక్ష లేకుండా విద్యను అందించాలి.. 10 శాతం వరకు లాభం ఒకే అని తెలిపింది. కొన్ని కాలేజీలు అడ్వటంల్గ÷జ్మెంట్ కోసం10 లక్షలు ఖర్చు పెట్టాయి.. యాడ్స్ కు విద్యార్థులకు ఏమీ సంబంధం అని ప్రశ్నించింది. స్టూడెంట్స్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసమే కొన్ని కాలేజీలు నడుస్తున్నాయని తెలిపింది. కొన్ని కాలేజీల్లో 80 శాతం విద్యార్థులు ప్రభుత్వ ఫీజుల మీదనే చదువుతున్నారు.. ఒఈఖీఅ ఫీల్డ్ విజిట్ చేయకుండానే ఫీజుల నిర్ధారణ చేయడం కరెక్ట్ కాదు అని వాదిస్తుంది. వసతులు లేవు, ఫ్యాకల్టీ లేదు.. కొన్ని కాలేజీల్లో విద్యార్థులు కూడా లేరు.. ఇలాంటి పరిస్థితుల్లో ఏది పరిగణనలోకి తీసుకోకుండా కాలేజీలు ఇచ్చే ఆడిట్ రిపోర్టుల పైనే ఫీజుల పెంపు ఎలా అంగీకరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

# పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

**పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా**
**విదేశీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం**
**లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా**
**మీడియాతో కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంభాషణ**

తిరువనంతపురం,జూన్19(వార్త వేదిక సూర్య):
కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను.' అని ఎంపీ థరూర్ తిరువనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్న సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ తదితర పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్టాండ్‌ను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్థాన్ చేస్తున్న పన్నాగాల్ని, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ ఏకపక్షంగా మద్దతునిస్తూ అనేక ఎ÷-లాట్ ఫాంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయా అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నందున ఇప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అక్కడ నా స్నేహితుడు గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగిందని.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు.






## మహేశ్వరంలో ఘనంగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు


### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్

**మహేశ్వరం, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మహేశ్వరం దేవాలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మాజీ ఎంపీపీ అధ్య నాయక్,మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ రాజు నాయక్ ,పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్,మహేశ్వరం మండలం ఎస్సి సిఎల్ ఉపాధ్యాయులు వోతుల నారాయణ,అర్చన నాయక్ ,లోకేశ్వర్ రెడ్డి, మదిలా పురం పాండు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనరు,

## ఘనంగా నల్లపోచమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవం

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ



సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. ఈ కాలనీలో ప్రధాన సమస్యలు పూర్తి చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, యనాల కృష్ణరెడ్డి, కాలనీవాసులు మోహన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, యాదగిరి రెడ్డి, వెంకటేశ్వర్లు, కొండారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్, జంగారెడ్డి, కృష్ణ రెడ్డి, సంధ్య, కళ్యాణి, మంజుల పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో వెనకడుగువేయం

### కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రామాలయం టెంపుల్



నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను వివిధ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తోనే



అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డివిజన్ పరిధిలో ఉన్న రేషన్ నెంబర్ :942 షాప్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బెజ్జంకి రాజేష్,కుమార్, సచిన్, మల్లేష్, ప్రసాద్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఎఈ లావణ్య, సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

# అరాచక పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు, పేదల వ్యాపారాలపై మున్సిపల్ అధికారుల దౌర్జన్యం

### భా.రా.స. డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కుర్మ

**మైలర్‌దేవ్‌పల్లి, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అరాచక పాలనలో భాగంగా, నిరుద్యోగులు, పేదలు చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో మున్సిపల్ అధికారులు, పోలీసులు కలసికట్టుగా జేసీబీల సాయంతో వారి వ్యాపార సముదాయాలపై కూల్చివేతలు చేపట్టారని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆరోపించింది. స్థానికుల సమాచారం మేరకు, మైలార్ దేవ్ పల్లి భారత రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్, ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, "మహిపిల్ హోటల్, ఇండియన్ బేకరీ, చోటే బాయ్, బోడే బాయ్ వంటి స్థానిక ప్రజాప్రతినిధుల వాణిజ్య భవనాలను వదిలేసి, నిరుపేదల వ్యాపారాలపై మున్సిపల్ అధికారులు దౌర్జన్యం చేయడం ఏమిటి?" అని ప్రశ్నించారు. మహిపిల్ హోటల్, ఇండియన్ బేకరీ, దుర్గానగర్ చౌరస్తా, గణేష్‌నగర్ చౌరస్తా యూటర్న్ వద్ద, అలాగే స్థానిక ప్రజాప్రతినిధుల ఇళ్ళ ముందు ప్రతిరోజూ రహదారికి అడ్డంగా వాహనాలు నిలిపినప్పుడు అధికారులు లేదా ట్రాఫిక్ సిబ్బందికి కనిపించడం లేదా అని బీఆర్ఎస్ నాయకులు నిలదీశారు. కొంతమంది స్థానిక నాయకులు స్వార్థంతో సాయిబాబా



నగర్ నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందికరంగా వ్యాపారాలు చేసుకుంటున్నారని, దీనిపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతిరోజూ ఉదయాన్నే ఇదే రహదారిలో రోడ్డుకు అడ్డంగా భారీ వాహనాలు నిలపడం వల్ల నడుచుకుంటూ వెళ్లే స్కూల్ పిల్లలకు,



స్కూల్ బస్సులకు, వ్యాన్‌లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇవన్నీ మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బందికి తెలియదా అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. "పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్లు" చూసీచూడనట్లు వదిలేస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యువజన అధ్యక్షులు అకేం రాఘవేందర్ యాదవ్, మైసిరెడ్డి లక్ష్మి, రాజ్ చికెన్ రాజు, శ్రీకాంత్, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA
19 Jun 2025 - Page 3
https://epaper.vaarthavedhikasurya.com/clip/7795

**భావన రుషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్‌లో మురుగునీటి కష్టాలు - ఫంక్షన్లకూ దూరం!**

మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 18 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లిలోని భవన రుషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనం డ్రైనేజీ సమస్యతో అల్లాడుతోంది. ట్రస్ట్ ప్రాంగణంలో నిలిచిపోయిన మురుగునీరు తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ, ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేయడమే కాకుండా, పేద కుటుంబాలు శుభ కార్యాలు జరుపుకోవడానికి కూడా ఆటంకంగా మారింది. మురుగునీటి సమస్య కారణంగా, మా ట్రస్ట్ భవనాన్ని ఫంక్షన్లకు అద్దెకు ఇవ్వలేకపోతున్నాం. ముఖ్యంగా పేద కుటుంబాల వారు తక్కువ ఖర్చుతో ఇక్కడ ఫంక్షన్లు చేసుకోవడానికి వస్తారు. ఈ మురికి వల్ల వారికి మేము సహాయం చేయలేకపోతున్నాం అని ట్రస్ట్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా ఈ సమస్య ఉన్నా, జలమండలి అధికా రులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఈ మురుగునీరు వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ట్రస్ట్ ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్క రించి, ట్రస్ట్ భవనం తిరిగి పేదలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.





## వార్త వేదిక సూర్య పత్రిక ఎఫెక్ట్..

# సమస్య వెలుగు చూసిన వెంటనే పరిష్కారం!

### "వార్త వేదిక సూర్య ప్రచురణతో పరిష్కారానికి నాంది - ట్రస్ట్ సభ్యుల హర్షం"

**మైలర్‌దేవ్‌పల్లి, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన భవన రుషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో ఇటీవల మురుగునీటి సమస్య తీవ్ర స్థాయికి చేరింది. దీంతో భవనం ప్రాంగణంలో నిలిచిన మురుగు నీటి వల్ల ఫంక్షన్లు, సమావేశాలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది.

ఈ విషయమై సూర్య పత్రికలో "మురుగునీటి కష్టాలు – ఫంక్షన్లకూ దూరం!" అనే శీర్షికతో వార్త గురువారం ప్రచురితమైంది. వార్తను గమనించిన హైదరాబాద్ జలమండలి సూపర్వైజర్ వినయ్ కుమార్ తక్షణమే స్పందించారు. సేవరేజ్ విభాగానికి చెందిన సిబ్బంది మహేందర్, రమేష్ లను పంపించి మరమ్మతులు చేపట్టారు. బ్లాకైన డ్రైనేజీ లైన్లను శుభ్రం చేసి, పూర్తిగా వ్యవస్థను పునరుద్ధరించారు.

ఒక్క రోజు వ్యవధిలో సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ... "మూడు రోజులుగా తలెత్తిన అసౌకర్యాన్ని " వార్త వేదిక సూర్య" పత్రిక ద్వారా అధికారులకు తెలియజేసిన వెంటనే స్పందన రావడం హర్షణీయం. తక్షణ చర్య తీసుకుని సమస్యను పరిష్కరించిన జలమండలి అధికారులకు, అలాగే ప్రజల శబ్దాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వార్త వేదిక సూర్య పత్రికకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి

### - కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి,19 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిం చారు. బుధవారం శాంతినగర్ అయ్యప్ప స్వామి ఆలయం పరిసరాల్లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.

అదేవిధంగా, పెండింగ్‌లో ఉన్న పలు పనులతో పాటు, మరో రెండు మూడు చోట్ల సీసీ రోడ్డు పనులను భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానంతరం వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కొరవడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే, అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, నర్సిరెడ్డి, రమేష్ రెడ్డి, కొండలు, తలారి చిన్న నాగేశ్, నందు, శంకర్ రెడ్డి, రాజు అంజి, మొహమ్మద్ షకీల్, జీహెచ్ఎంసీ సిబ్బంది శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల అక్షర ప్రయాణానికి అంగన్వాడీ కేంద్రం వేదిక : సూపర్వైజర్ పద్మజ

**మైలర్‌దేవ్‌పల్లి, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ సెంటర్‌లో గురువారం అక్షరాభ్యాసం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ...
అక్షరాభ్యాసం చిన్నారుల విద్యారంభానికి ఎంతో కీలకమైన పండుగ. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యకు బలమైన పునాదులు వేయాలనే ఉద్దేశంతో ఇలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై శ్రద్ధ తీసుకుని, అంగన్వాడీ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్ అనిత మాట్లాడుతూ...చిన్నారుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకం. వారి మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ మేము సేవలందిస్తున్నాం" అని తెలిపారు. నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ... అక్షరాభ్యాసం అనేది పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మంచి ప్రారంభం



కలుగుతోంది. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వంగా ఉంది. మేము 'నవయువ యూత్ క్లబ్' తరఫున సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమానికి సహకారం అందిస్తాం.ఈ ప్రాంతంలోని అభివృద్ధికి, బాలల సంక్షేమానికి మా సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక బీజేపీ నాయ



కులు కిషన్ నాయక్, హెల్పర్, .గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు చిన్నారులు పాల్గొన్నారు.

# శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
సీతఫలమండి డివిజన్ సురేష్ థియేటర్ వద్ద శానిటేషన్ డ్రైవ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ప్రారంభించారు. మొదటగా సురేష్ థియేటర్, బీదల బస్తీ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు శుభ్రపరిచారు ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త తొలగింపు,డ్రైనేజీ లైన్ల శుభ్రపరచడం,చెట్టు కొమ్మలు, మురుగు నీటి నిల్వలు తొలగింపు, బ్లీచింగ్ పౌడర్ చల్లి లాంటివి చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు మాట్లాడుతూ పరిశుభ్రత సామూహిక బాధ్యత అని మున్సిపల్ సిబ్బంది మాత్రమే కాదు, ప్రతి ఒక్కరు స్వచ్ఛత పట్ల చొరవ చూపాలి అని అన్నారు GHMC సహకారం ఎంతగానో ఉన్నా, ప్రజల భాగస్వామ్యం లేకపోతే శుభ్రత సాధ్యం కాదు. ప్రతి ఇంటి ముందూ శుభ్రంగా ఉంచుకుంటేనే కాలనీల రూపం మారుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో



డిప్యూటీ కమిషనర్ సుభాష్, డిఈఈ వెంకటేష్, ఏఈ కౌశిక్, శానిటేషన్ జవాన్లు,ఎస్.ఎఫ్.ఐలు నాయకులు కరాటే రాజు, శైలెందర్, కృష్ణ, అజీజ్,మహేష్, లక్ష్మి,సుజాత, లలిత,పద్మ,మౌనిక తదితరులు పాల్గొన్నారు

# మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## - బి.ఆర్.ఎస్.ఎస్. డిమాండ్

**మోత్కూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు (బి.ఆర్. ఎస్ .ఎస్) .బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగున్నర దశాబ్దాల క్రితమే మోత్కూరు మండలం తాలుకా కేంద్రంగా కొనసాగిందని, 2009 సం.. నియోజవర్గాల డిలిమిటేషన్ (పునర్విభజన)లో భాగంగా రామన్న పేట నియోజకవర్గం తొలగించడంతోపాటు మోత్కూరు మండలాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలో కలపడంతో పాటు నాడు రామన్న పేట నేడు తుంగతుర్తి నియోజకవర్గాలలో పెద్ద మండలమైన మోత్కూరు మండలం పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్నట్లుగా అన్ని రంగాలలో వెనుకబడి పోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంతంత్య వెనుకబడి ఉన్న మోత్కూరు మండలాన్ని నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని గత రెండు దశాబ్దాల నుంచి కోరుతున్నామన్నారు.

2027 సం..లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు మూడు నియోజక వర్గాలు ఏర్పాటుకు కానున్నాయని ఈ క్రమంలోనే మోత్కూరు మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయ వల్సిన బాధ్యత అధికారులకు,



ప్రజా ప్రతినిధులకు ఉందన్నారు. భౌగోళికంగా నాలుగు మండలాలకు అనుసంధానంగా ఉన్న మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరుతో పాటు గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూర్(ఎం), మోటకొండూరు మండల ప్రజలకు మంచి సౌకర్యంగా ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. మోత్కూరు నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయుటకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి త్వరలో దశలవారీగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తాము చేసే ఉద్యమానికి అన్ని విద్యార్థి, యువజన ,ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు కలిసికట్టుగా రావాలని కోరారు.

ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మోత్కూరు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మోత్కూరి బ్రహ్మ ఆచార్య, బిసి రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి నాయకులు మర్రి ఆనందం, లింగంపల్లి సత్య వర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారపరం చేస్తే దాడులు తప్పవు: ఏఐఎస్ఎఫ్

**భువనగిరి, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీలు శూన్యమనీ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగురంగుల బ్రోచర్లతో




విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు, గురువారం ఏఐఎస్ఎఫ్ యాదాద్రి జిల్లా సమితి ఆధ్వర్యంలో మదర్ తెరిసా పాఠశాల లో అధిక ఫీజులు తగ్గించాలని పుస్తకాల అమ్మకాలు చేయకూడదని ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు పేరుతో వసూలు దందా కొనసాగిస్తున్నారన్నారు విద్యను అంగడి సరుకుగా మార్చేసి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లు బుక్స్ కు సపరేటు యూనిఫామ్ కు సపరేట్ అని ఐఐటి ఫౌండేషన్ కు వేరే ఫీజు అని ఇలా రకరకాల కోర్సులు బ్రోచర్స్ తో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నా అయినా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు మదర్ తెరిసా విద్యాసంస్థ ఒక ఇల్లును తీసుకొని అందులో బుక్స్ యూనిఫామ్ స్పోర్ట్స్ డ్రెస్సులు షూస్ ఇంకా కొన్ని రకాల వస్తువులను గోడౌన్స్ లో పెట్టి లక్షల రూపాయల దందాను నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రం అంటి అంట వివరించడం చాలా బాధాకరం అన్నారు.

తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని చెప్పని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మారూపాక లోకేష్, జిల్లా సమితి సభ్యులు రాంపాక చందు భువనగిరి మండల నాయకులు గిరిమల అరుణ్ కుమార్ సుమన్ మనీ తదితరులు పాల్గొన్నారు.






# సిఈసి గ్రూపు తరలించొద్దని బీజేపీ ధర్నా

- మోటకొండూరు గురుకుల పాఠశాల వద్ద నిరసన
- మండల అధ్యక్షుడు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి
- యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్

**మోటకొండూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ మూట కొండూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనకబడ్డ తరగతుల గురుకుల పాఠశాల (కళాశాల)లో సిఈసి బ్రాంచ్‌ని తొలగించే ఆలోచన మార్చుకోవలి అని బీజేపీ మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర పాల్గొని మాట్లడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువుతో చెలగాటం చేస్తుంది, మండల కేంద్రంలోని గురుకుల కలశాలలో వసతులు లేవు అని, సి ఈ సీ గ్రూప్ ని ఇక్కడ నుండి వేరే జిల్లాకు మార్చే యోచన లో ఉన్న ఆలోచన మార్చుకొని, మా కళాశాల మాకే కావాలి అని అన్నారు. ఇప్పటికి అయిన స్థానిక ఎమ్మెల్యే నిద్ర మత్తు వదిలి, మన కలశాలలో గ్రూప్ ని తరలించుకుండా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు మొదటి నుంచి అన్యాయం చేస్తుందని వెంటనే గురుకుల కళాశాలలోని సి ఈ సి గ్రూప్ ని ఇక్కడే నిర్వహించాలని డిమాండ్ ,చేస్తూ గతంలో కూడా యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్ బోనగిరి గురుకుల డిగ్రీ కాలేజ్ మొదలగునవి తరలించాలంటే ఆందోళనలు వేసి రక్షించుకున్న చరిత్ర ఉందని ఆయన ఒకసారి గుర్తు చేశారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీకు వారం రోజులు టైం ఇస్తున్నాం వారం రోజుల్లో ఈ గ్రూప్ ఇక్కడే ఉండే విధంగా చేయకుంటే మీ ఎమ్ఎల్ఏ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేస్తాం అని ఆయన హెచ్చరించారు. మోటకొండూరు యువత కళాశాల పోకుండా ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చే విధంగా అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మోటకొండూరు మండల కార్యదర్శిగా గాదగాని మాణిక్యం

## - మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు తీర్చాలి

**మోటకొండూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలానికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రజాప్రతినిదులు, అధికారులు విఫలమవుతున్నారని సిపిఐ మోటకొండూరు మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. బుధవారం సిపిఐ మండల మహాసభ మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు నిర్వహించిన మహాసభలో ఏకగ్రీవంగా మరోసారి మండల అధ్యక్షుడిగా మండల కార్యదర్శిగ గాధగాని మాణిక్యం ఎన్నికయ్యారు. వారితో పాటు 31 మంది మండల కౌన్సిల్లు మండల కార్యవర్గ సభ్యులు 9 మంది ఏకగ్రీవంగా గాధగాని మాణిక్యంనీ మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. వారితో పాటు మండల సహాయ కార్యదర్శిగా ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులుగా, పశువుల నరసింహ ,బోల శీను, పల్లె వెంకన్న, మంచాల రాధమ్మ, శనిగారం భాగ్యమ్మ,బీరకాయల మల్లేష్ ,ఎన్నుకున్నారు, అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం మాట్లాడుతూ మండలంలోని ఉన్న ప్రజా సమస్యలపై ప్రజలతో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేయాలి, గత ప్రభుత్వం ముటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లు నామమాత్రమే కట్టాయి వాటికి విద్యుత్ సరఫరా లేదు, రోడ్డు సౌకర్యం లేదు, అదే విధంగా గ్రామాల నుంచి మండల మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు మోటకొండూరు బస్సు స్టాండ్లో వారంలో మౌలిక సదుపాయాలు లేవు, మండల కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం లేవు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ద్వారా గతంలో



ప్రభుత్వ భూములను కమ్యూనిస్టు పార్టీలు పేదవారికి పంచిన భూములు గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలు సేద్యం చేసుకుంటున్నా భూమికి కూడా పట్టాలు ఇవ్వాలి ,ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రజా సమస్యలు ఎలాంటి అవకతవకలు జరిగిన భారత కమ్యూనిస్టు సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోఆందోళన కార్యక్రమం ధర్నాలు రాస్తారోక్‌లు చేస్తామని హెచ్చరించారు.



# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడంపై అవగాహన సదస్సు

**రామన్నపేట, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లాలోని భైరవుని బండ జిల్లా పరిషత్పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చెత్తను కాల్చడం ఆరోగ్యానికి హానికరమని అందుకే ప్రభుత్వం దానిని నిషేధించిందని అన్నారు. నైట్రోజన్ ఆక్సైడ్లు ఓజోన్ పొరకు హాని కలిగిస్తాయని, కార్బన్ మోనాక్సైడ్ భూమిని వేడెక్కిస్తుందని, సూక్ష్మ ధూళికణాలు ఊపిరితిత్తులలో చేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా వాహనాలకి సరైన సమయంలో సర్వీసింగ్, మరమ్మత్తులు చేయించాలని, నడక ఆరోగ్యానికి మంచిదని తక్కువ దూరాలకు నడిచి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. మండల కేంద్రలోని పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గ్యార సందీప్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ భాను, వైస్ ప్రెసిడెంట్ గణేష్, టౌన్ జెనరల్ సెక్రటరీ సురేష్, మండల జనరల్ సెక్రటరీలు నవీన్,మహేష్, భాను, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ అరుణ్, యూత్ నాయకులు కుమార్, చేరాల మహేష్, ప్రశాంత్, సన్నీ, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని రాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. తల్లులకు ఈసిసి ఈ ప్రోగ్రాం గురించి అవగాహన




కల్పించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని చిన్నారులకు ఆటపాటలతో ప్రీ స్కూల్ బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శివరాణి , సంతోష, చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

## కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలంగాణ ఉద్యమకారులు

**రామన్నపేట, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** 1952 సంవత్సరంలో ఏర్పడిన రామన్నపేట,2009 వరకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి మొదలు పెడితే కాశీరాం, కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొదలగు మహానుభావులు ప్రాతినిధ్యం వహించారు. రామన్నపేటలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజల బాగోగుల కోసం ఒక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐఐటి, సబ్ కోర్ట్ మొదలైన అనేక ప్రభుత్వ సంస్థలు ప్రజల సౌకర్యార్థం రామన్నపేటలో నిర్మించారు.ఇదే నియోజక వర్గాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆయంలో జనాభా శాతం తగ్గిందని రామన్నపేటను డిలిమిటేషన్ కమిటీ రద్దు చేసింది.ఇప్పుడు




ఇదే నియోజకవర్గాన్ని చౌటుప్పల్, నారాయణపూర్, రామన్నపేట, వలిగొండ, మోత్కూర్ కలిపి నియోజకవర్గ పునర్విభజన శాతం పెరిగిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడు నియోజకవర్గాలుగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.అందుకు అనుగుణంగా రామన్నపేటను పాత నియోజకవర్గంగా ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నదని కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలిపారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 19/06/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 17,39,491/-**

**శ్రీ స్వామి వారికి 880 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 44,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 69,300/- |
| కైంకర్యములు | - | 3,601/- |
| సుప్రభాతం. | - | 7,200/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,23,000/- |
| వ్రతాలు | - | 54,400/- |
| వాహన పూజలు | - | 6,800/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 8,100/- |
| పాతగుట్ట | - | 17,360/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,25,000/- |
| యాదఋషి నిలయం | - | 40,046/- |
| సువర్ణ పుష్పార్చన | - | 53,432/- |
| శివాలయం | - | 5,000/- |
| శాశ్వత పూజలు | - | 10,000/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 7,86,410/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 13,716/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 1,06,286/- |
| ఇతరములు | - | Nill |








## గట్టుప్పలలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**గట్టుప్పల, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):**
గట్టుప్పల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేకు కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మునుగోడు మండల యూత్ ఉపాధ్యక్షుడు బాలం మహేష్ పట్టణ అధ్యక్షుడు పగిళ్ల ఆది, పున్న శివ, మాజీ సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్బాస్, నల్లవెల్లి కృష్ణయ్య, మొద్దు గణేష్, భీమగాని శివ, ఎర్ర కుమార్, మొద్దు నవీన్, పగిళ్ల రమేష్ ,పగిళ్ల గణేష్ ,ఖమ్మం రాంబాబు, వావిళ్ళ వంశీ, చంద్రశేఖర్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు

### ముఖ్యమంత్రి సహాయనిధి
## చెక్కులు పంపిణీ

**మోత్కూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. గురువారం నాడు మోత్కూరు పట్టణానికి చెందిన లబ్ధిదారులైన అన్నెపు జ్యోతికి మంజూరైన ముఖ్యమంత్రి



సహాయనిది 46 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, అన్నెపు నర్సింహ్మా, ,పాలోజు శేఖరా చారి, రాంపాక పరుషరాములు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే డూ క్లబ్ నిర్వాహకులకు మెటీరియల్ కోసం 10000 ఆర్థిక సహాయం..


**మోత్కూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):**
క్రీడారంగంలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ క్లబ్ నిర్వాహకులు అన్నెపు వెంకట్‌కు మెటీరియల్ ఖర్చులు నిమిత్తంకై ఫైనాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అంద




జేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ అసోసియేషన్ సభ్యులు నిమ్మల నరేష్, చోల్లేటి నరేష్ పురుగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్త సేకరణపై అవగాహన

**మోత్కూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):**
తడి, పొడి, హానికరమైన చెత్తపై మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులో ప్రజలకు గురువారం నాడు మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్మెంటల్



ఇంజనీర్ శ్రవణ్, శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, ఆర్..పి.లు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో యోగా వారోత్సవాలు

**హైదరాబాద్, జూన్ 19 (వార్త వేదిక సూర్య):**
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ దినోత్సవం (2025) పురస్కరించుకొని నిర్వహిస్తున్న యోగ వారోత్సవాలలో భాగంగా గ్రీన్ పార్క్ కాలనీ, కర్మన్ఘాట్ లోని గీతం ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్కూల్లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు శ్రీ అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఫోటోకు పూలు, కొబ్బరి కాయలు, హారతి సమర్పించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యోగా గురువులు విజయ ప్రతాప్ మహారాజ్ అల్లాడి పరమేశ్వర్ విద్యార్థులు ఉపాధ్యాయులతో యోగాసనాలు చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ బోర్డు మెంబర్స్ సిహెచ్ వినయ్ కుమార్ పి కావ్య పి శ్రీలత ఏ మాధవి తదితర టీచర్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేందర్ అయ్యాళ్వార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ద్వారా శరీరము, మనస్సు శుద్ధి చేయబడి జ్ఞానమును పొందేందుకు కావాల్సిన మానసిక శక్తిని ప్రసాదిస్తుంది అన్నారు. ఇది మన సనాతన ధర్మ సూత్రాలలో ఒకటి నేడు అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యతను సంతరించు కోవడం గర్వించ దగిన విషయం అన్నారు. అందరూ



తమ సమయానుకూలంగా కొంత సమయాన్ని యోగా కోసం కేటాయించి ఆరోగ్యవంతంగా ఉండాలని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన టీటీడీ, హిందూ ప్రచార పరిషత్ వారికి ధన్యవాదాలు తెలిపారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొంద్ర సుజిత్ నిర్వహణలో 27 వేల కిలోమీటర్లు ఆల్ ఇండియా బైక్ రైడ్ చేసి వచ్చిన అజిత్‌కి ఘనంగా సన్మాన ర్యాలీ

**దేవరకొండ, జూన్ 19(వార్తా వేదిక సూర్య):** ఈరోజు సాయంత్రం ఆలిండియా బైక్ రైడ్ చేసి తన సొంత గ్రామమైన దేవరకొండకు విచ్చేసిన అజిత్‌కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అజిత్ కి అధ్యక్షుడు ఎన్ విటి, కొంద్ర సుజిత్ సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించి విజయవంతంగా తిరిగి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుడు ఎన్‌విటి మాట్లాడుతూ ఏప్రిల్ 18న ఆల్ ఇండియా బైక్ రైడ్ మొదలుపెట్టి 27,000 వేల కిలోమీటర్లు తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాదాపు అన్ని రాష్ట్రాలు తిరిగి దాని యూట్యూబ్‌లో సంచలనం సృష్టించాలని అనుకోవడంతో పాటు ఆల్ ఇండియా బైక్ రైడ్ నిర్వహించి దేవరకొండ పట్టణానికి ఎంతో పేరు తెచ్చిన అజిత్‌నీ మెచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవర కొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, నాగసింహం ,రుద్ర కృష్ణ, మల్లేష్, శ్రీను, అంజరావన్, ఆరిఫ్, జోయల్, బబ్లు, అఖిల్, నవీన్, ప్రశాంత్, గురుజిత్, కమలేష్ ,మిన్ను, కార్తీక చారి, విక్కీ, కిట్టు, నిఖిల్, చరణ్, చక్రపాణి ,చందు, షాబాజ్, విజెర్, రేహాన్, షోయల్, రాజగోపాల్, ప్రవీణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## హన్మంత్ పెద్దమ్మ మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూన్ 19(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు హన్మంత్ చంద్రన్న భార్య హన్మంత్ పెద్దమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో పెద్దమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఆమె కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.




## వందన హెూటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి, జూన్ 19 (వార్త వేదిక సూర్య):**
భువనగిరి పట్టణంలో జిల్లా కోర్టుకు ఎదురుగా ఇటీవల అట్టహాసంగా ప్రారంభమైన నూతన శ్రీ వందన హెూటల్‌ను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. రుచి, సుచి, శుభ్రత పాటించి నాణ్యమైన పదార్థాలను కష్టమర్లకు అందించాలని సూచించారు. హెూటల్ రంగంలో నమ్మకమే పెట్టుబడిగా నిబంధనలు పాటించి వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని సూచించారు. ఈ సందర్భంగా హెూటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ మైపాల్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. హెూటల్ ఎండి మైపాల్ రెడ్డి ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### పెద్ది యాదగిరిని పరామర్శించిన
## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ,జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** ప్రమాదవశాత్తు గాయపడి నల్గొండ లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కట్టంగూర్ మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన పెద్ది యాదగిరి ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.



# అక్రమంగా రాత్రి సమయంలో భూమిలో రాళ్లు పోసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ,జూన్ 19(వార్తా వేదిక సూర్య):**
అక్రమంగా తన వ్యవసాయ భూమిలో రాత్రి సమయాలలో రాళ్లు పోస్తున్న ఈరమ్మ, యాదగిరి పై చట్టా రీత్యా చర్యలు తీసుకోవాలని కనగల్ మండలం రేగట్ట గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు ఉడతల పార్వతమ్మ, యాదగిరిలు విలేకరుల సమావేశంలో సంబంధిత అధికారుల కోరినట్లు తెలిపారు.

గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రేగట్టే గ్రామ రెవెన్యూ చివర్లో సర్వేనెంబర్ 142, 158 సర్వే నెంబర్లలో నాకు వ్యవసాయ భూమి ఉన్నదని గత 1975 సంవత్సరాల నుండి సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తు న్నామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నా ప్రక్కన పట్టా భూమి కలిగిన గుంటకాడి ఈదయ్య తన వ్యవసాయ భూమిని ఈరమ్మ యాదగిరికి




విక్రయించడానికి నిర్ణయించుకున్నాడు. వారి వ్యవసాయ భూమికి దారి లేకపోవడంతో నా పేరు మీద పట్టా భూమి కలిగి ఉన్న వ్యవసాయ భూమిలో దారికి కొంత భూమి ఇవ్వాలని కోరారు.దారికి మీరు ఇచ్చిన భూమికి సాయి రెడ్డి బావి వద్ద మీకు బదులు భూమి ఇస్తానని నమ్మబలికి తన వ్యవసాయ భూమిని యాదగిరికి విక్రయించాడు.కానీ మాకు ఎలాంటి భూమి ఇవ్వకుండా భూమి కొనుగోలు చేసిన యాదగిరి రాత్రి సమయాలలో తనకు వ్యవసాయ ట్రాక్టర్లు ఉండడంతో రాత్రి సమయాలలో పెద్ద పెద్ద రాళ్లు తీసుకువచ్చి మా వ్యవసాయ భూమిలో పోశారని తెలిపారు.ఎందుకు పోసారని మందలిస్తే వృద్ధులని చూడకుండా మాపై గొడ్డలితో దాడి చేయడానికి పూనుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, అధికారులు వెంటనే స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని, విలేకరుల సమావేశంలో అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు.

### మరో వారం రోజులపాటు త్రిఫ్ట్ ఫండ్ పథకంలో
# చేరేందుకు నేతన్నలకు గడువు పొడిగింపు

**పద్మశాలి నేత కార్మికుల కోసం బిఆర్ఎస్ నాయకులు చేసిన పోరాటం విజయవంతం**

**నల్లగొండ , జూన్ 19 (వార్తా వేదిక సూర్య):**
అర్హులైన ప్రతి పేద నేత కార్మికుని త్రిఫ్ట్ ఫండ్ పథకంలో చేరేందుకు నెల రోజుల పాటు గడువు పొడిగించాలని బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, సీనియర్ నాయకుడు రావుల శ్రీనివాస్ రెడ్డి మరియు చెరుపల్లి జయప్రకాష్, గంజి రాజేందర్ జెల్ల శ్రీను, గంజి లక్ష్మీనారాయణ, మూఢ వేణు, మిర్యాల కిరణ్ ఆధ్వర్యంలో నల్గొండ జౌలీశాఖ సహాయ సంచాలకులు ద్వారక్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పద్మశాలి నేత కార్మికుల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ నేతన్నల అభివృద్ధి పథకమైన త్రిఫ్ట్ ఫండ్ పథకం కొరకు దరఖాస్తు చేసుకునే గడువు నేటితో ముగిసి పోతుందని, జిల్లా వ్యాప్తంగా దాదాపు 15 వేల మంది పేద నేత కార్మికుల భవిష్యత్ ని



దృష్టిలో పెట్టుకుని నెల రోజుల పాటు గడువు పెంచాలని, అదే విధంగా నూతన బ్యాంకు ఎకౌంట్లు తీసుకునేందుకు బ్యాంకు వారి అనేక షరతులతో పేద కార్మికులు బ్యాంకుల ముందు పడిగాపులు కాస్తూ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని నాయకులు అన్నారు.
తమ పార్టీ విజ్ఞప్తిపై జిల్లా సహాయక సంచాలకులు ద్వారక్ సానుకూలంగా స్పందించారని మరో 10 రోజులపాటు గడువు పొడిగిస్తున్నట్లు మీడియా ముందు ప్రకటన చేశారని, ఇది నేత కార్మికుల విజయమని నాయకులు అభివర్ణించారు.పేద కార్మికుల సౌకర్యార్థం బ్యాంకు వారితో మాట్లాడి కార్మికులు నివాసం ఉండే ప్రాంతాలలోనే బ్యాంకు వారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా కార్మికుల కోసం కావాల్సిన పాన్ కార్డు కూడా బ్యాంకు వారే అందించేలా సహాయ సహకారాలు అందిస్తారని ఎ డి ద్వారక్ పేర్కొనడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎ డి ద్వారక్ మాట్లాడుతూ..
అర్హులైన ప్రతి పేద కార్మికున్ని త్రిఫ్ట్ ఫండ్ లో చేరేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, బ్యాంకు వారి సహకారంతో కార్మికులు నివాసం ఉండే ప్రాంతాలలోనే క్యాంపు ఏర్పాటు చేసి ప్రతి పేద కార్మికునికి నూతన అకౌంట్లు కూడా ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఏ పేద కార్మికుడు కూడా నష్టపోకుండా న్యాయం చేస్తామ వారు అన్నారు.ఈ సందర్భంగా భారీ సంఖ్యలో పద్మశాలి కార్మికులు జౌలి శాఖ కార్యక్రమానికి చేరుకొని విజయవంతం చేశారు.






## జులై 7న కొండమల్లేపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించాలి : ఎదుల ఎల్లయ్య

**దేవరకొండ, జూన్ 19(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లె పల్లి మండలంలో పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుళ్ల ఎల్లయ్య మాదిగ అన్నారు కొండమల్లేపల్లిలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల ఇన్చార్జి పోలేని యాదయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాటం వల్ల మరియు ఎస్సీ రిజర్వేషన్లలో 9% వాటా మాదిగలకు లభించిందని 9% అంది పుచ్చుకొని విద్య ఉద్యోగ రంగాలలో ముందుండాలని వారు అన్నారు ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణ అధ్యక్షులుగా వస్కుల ఇద్దయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి అందుగుల జానయ్య మాదిగ ఉపాధ్యక్షులువస్కుల బాలకృష్ణ మాదిగ సహాయ కార్యదర్శి ఎలిమినేటి అజయ్ మాదిగ కోశాధికారివస్కుల సైదులు మాదిగ గౌరవ సలహాదారులు అందుగుల శ్రీను మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు మాదిగ బక్కలయ్య లింగయ్య వెంకటేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు



**దేవరకొండ, జూన్ 19(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి పట్టణ నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షులు గా వస్కుల ఇద్దయ్య, ఉపాధ్యక్షులుగా వస్కుల బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి గా అందుగుల జానయ్య కోశాధికారి గా వస్కుల సైదయ్య, సహాయ కార్యదర్శి గా ఎలిమినేటి అజయ్ గౌరవ అధ్యక్షులుగా అందుగుల శ్రీను ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నూతన ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అజ్మీ రమేష్ ఎస్సై గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు

## దేవరకొండలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు

**దేవరకొండ, జూన్ 19(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి సి సి సభ్యులు పిఎసిఎస్ ఛైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యునుస్, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,



సీనియర్ నాయకుడు నజీర్, మాజీ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు తిపర్తి రుక్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీ నజ్మా బేగం, ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, అంకురి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు ఉమర్ ఖాసీం, రామవత్ వంశీ, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు పొట్ట ప్రభు, యువజన కాంగ్రెస్ నాయకులు యనిమల రమేష్, మదిమడుగు నవీన్, చాట్ల లింగం, సయ్యద్ మెయిన్ పాషా, కొమ్మినేని విజయ్ కుమార్, గోగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు స్వాగతంగా స్పందించగా, సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు రాహుల్ గాంధీ గారు ప్రజల కోసం చేస్తున్న నిరంతర పోరాటాన్ని కొనియాడుతూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాలనే పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టు కోచ్‌గా కే.మహేష్

**నల్లగొండ,జూన్ 19(వార్తా వేదిక సూర్య):** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన కోదాటి మహేష్ అను సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జట్టు కు కోచ్ గా వ్యవహరిస్తున్నారు అని ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈనెల 4 నుండి 6 వరకు నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో జరిగిన 47వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై, ఈనెల 18 నుండి 23 వరకు బీహార్ రాష్ట్రంలోని నవాడలో జరుగుతున్న 47వ జాతీయస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జూనియర్



బాలికల హ్యాండ్ బాల్ జట్టుకు కోచ్ గా కోదాటి మహేష్ వ్యవహరిస్తున్నారు అని వారు తెలిపారు. ప్రస్తుతం మహేష్ ఓ ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు అని వారు తెలిపారు. ఈ సందర్భంగా హ్యాండ్ బాల్ క్రీడాకారులు వారికి అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### - ఎస్ఎఫ్ఐ, కేవిపిఎస్, డివైఎఫ్ఐ, టీజిఎస్



**నల్లగొండ,జూన్ 19(వార్తా వేదిక సూర్య):** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బిల్లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ డివైఎఫ్ఐ టిజిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో మోతిలాల్ కి వినతి పత్రం అందజేసారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాల జిల్లా కార్యదర్శులు పాలడుగు నాగార్జున, ఖమ్మం పాటి శంకర్, మల్లం మహేష్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖ ల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా దళిత విద్యార్థులు 19000, గిరిజన విద్యార్థులు 6000 విద్యార్థులు మొత్తం 25 వేల మంది చదువుకుంటున్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక 154 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయి దీనివలన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ చదువు కుంటున్న దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది బిల్లులు రాకపోవడంతో యజమాన్యాలు ఈ స్కీం పట్ల విద్యార్థులని చేర్చుకోవడం ఆసక్తి చూపడం లేదు. నల్లగొండ జిల్లాలో సుమారు 7 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ప్రస్తుతం స్కూల్ యాజమాన్యం డబ్బులు కట్టండి ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత మీరే తీసుకోండి అంటూ పుస్తకాలు ఇవ్వడం లేదు బట్టలు ఇవ్వడం లేదు.

ఈ సంవత్సరం నూతన అడ్మిషన్లు చేపట్టడం లేదు. కావున ప్రభుత్వం వెంటనే బిల్లులను విడుదల చేయాలి ఈ విద్యా సంవత్సరం నూతన అడ్మిషన్లు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ అయ్యా సంఘాల నాయకులు బొల్లు రవీందర్ , గాదే నరసింహ, ఒంటెపాక కృష్ణ, కోరే రమేష్, ముస్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,జూన్ 19(వార్తా వేదిక సూర్య):** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ప్రాథమిక



వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్ ,ఇతర రిజిస్టర్ ను,మందుల స్టాక్ ను పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడుతూ..



సమయం ప్రకారం డాక్టర్లు,సిబ్బంది విధులకు హాజరు కావాలని ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ,ముఖ్యంగా వైద్యం కోసం వచ్చిన రోగులను వెంటనే ఆస్పత్రిలో చేర్చుకొని వైద్యం అందించాలని , కేసులు సీరియస్ గా ఉన్నప్పుడు మాత్రమే నల్గొండ ప్రభుత్వాసుపత్రికి లేదా ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ కేంద్రంలో ఉన్న పిల్లలను పరిశీలించారు. అంతేకాక నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పనులను తనిఖీ చేశారు. ఆక్టివిటీ రూమ్ లో నూతన సాంకేతిక




తను ఉపయోగించి విద్యార్థులకు కృత్యాధార పద్ధతిలో బోధించడం జరుగుతుందని, అలాగే ఫిజియోథెరపీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కె జి బి వి పరిసరాలు, టాయిలెట్స్ అన్నింటిని తిరిగి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్
- పాఠశాల గదులు, ఆవరణ, వంటగది, టాయిలెట్లు శుభ్రంగా ఉంచాలి
- పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి
- మండలాల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలి
- విద్యార్థులు పాము ,తేలు కాటు కు గురైతే సంబంధిత ఎం ఎస్ ఓ ,ఎం పి ఓ, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుంది
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, జూన్ 19(వార్తా వేదిక సూర్య):** పాఠశాలల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె పాఠశాలల పరిశుభ్రత,మధ్యాహ్న భోజన పథకం అమలు, తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడం ,అలాగే వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా పాఠశాలల్లో పరిశుభ్రత లోపం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లాలోని అన్ని పాఠశాలలు ,అంగన్వాడీ కేంద్రాలు ,హాస్టళ్లలో పరిశుభ్రత లోపం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



పాఠశాల గదులు, ఆవరణ, వంటగది, టాయిలెట్లు అన్ని శుభ్రంగా ఉంచాలని, పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, ఎక్కడైనా వాననీరు నిలిచి ఉండేందుకు ఆస్కారం ఉంటే గుర్తించి తక్షణమే సులభంగా వాన నీరు వెళ్లే మార్గం చేయాలని, అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, మురుగు నీరు సులభంగా మురికి కాలువలోకి వెళ్లేలా చూడాలని చెప్పారు. విద్యార్థులు పాము, తేలు కాటుకు గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్‌తో పాటు, గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. రెండు వారాలలో వీటన్నింటిని పూర్తి చేయాలని అన్నారు. కేవలం విద్యాశాఖ ద్వారా మాత్రమే ఈ పనులన్నీ చేయడం కష్టమని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత విషయమై మండల ప్రత్యేక అధికారులు తక్షణమే వారి పరిధిలో సమావేశాలు నిర్వహించాలని ,అలాగే అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయా లని, ఎక్కడైనా వర్షం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నా లేదా పాము ,తేలు కాటు వంటివాటికి గురైతే సంబంధిత ఎం ఎస్ ఓ ,ఎం పి ఓ, పంచాయతీ కార్యదర్శులకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రత్యేక అధికారులు పాఠశాలలు, హాస్టళ్లలో బస చేయాలని , మహిళాధికారులు బాలికల పాఠశాలల్లో బస చేయాలని, పాఠశాల పరిశుభ్రతలో ఎంపీడీవోలు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడా పాడైపోయిన బియ్యం, కూరగాయలతో భోజనాన్ని తయారు చేయవద్దని, వంటగదిని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్య తలెత్తినట్లయితే

కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే

పాఠశాలలోని అన్ని మూత్రశాలలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఎమ్ఎస్‌వోలు,ఇతర అధికారులు, తదితరులు, ఈ టెలీ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారంకై ఉద్యమిద్దాం...

### పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్గూరి కిరణ్ కుమార్

**నల్లగొండ,జూన్ 19(వార్తా వేదిక సూర్య):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక నల్లగొండ పట్టణంలోని పి డి ఎస్ యు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్గూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి వారం రోజులు కావస్తున్న తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బట్టలు పూర్తిస్థాయిలో ఇవ్వలేక పోయారన్నారు. మరియు పాఠశాలల్లో కళాశాలలో మరుగుదొడ్లు టాయిలెట్లు, మంచినీటి వసతి, ఫ్యాన్లు,ట్యూబ్ లు, ఫర్నిచర్ సదుపాయాలు కల్పించలేకపోయారు అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్య ప్రారంభిస్తున్నాం అని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటలు కేవలం నీటి మీద రాతలుగానే మిగిలాయి తప్ప ఆచరణకు నోచుకోలేకపోతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి మెరుగైన విద్యను అందించవలసిన పాలకులు ప్రభుత్వ విద్యను నీరుగార్చుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చుతూ, మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారు అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారమయం చేసి, వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లెక్చరర్లు లేకపోయినా కనీసం వారి విద్యా అర్హతలు కూడా విద్యాధికారులు తెలుసుకోకుండా ప్రైవేట్ విద్యా వ్యాపారానికి రెడ్ కార్పెట్ వేసి సహకరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్య అంగడి సరుకుగా మారిందన్నారు. సేవా దృక్పథంతో ఉండవలసిన విద్య నేడు వ్యాపార దృక్పథంతో కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో ఇష్టారాజ్యంగా టై, బెల్టు, షూస్, డ్రెస్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అనీ, అడ్మిషన్ ఫీజులని, డొనేషన్స్ ఫీజులు అనీ, ట్యూషన్ ఫీజులని, బస్ ఫీజులు అనీ, స్లిప్ టెస్ట్ ఫీజులు అని, టెస్టులకు పేపర్ ఖర్చులు అని, కర్ క్యూలం ఫీజులు అనీ, ఆటవస్తువులకని, ఫుడ్ ఫీజ్ అని, బెడ్ ఫీజ్ అని ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల ఫీజుల పేర్లు చెప్పి పిల్లల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారన్నారు. పిల్లల ఫీజులు చెల్లించుకోవడం కోసం భూములు, ఆస్తులు అమ్ముకొని, ఫైనాన్సుల్లో అప్పులు తీసుకొని చెల్లిస్తున్నారన్నారు. ఈ విధంగా పిల్లల తల్లిదండ్రులను అప్పుల పాలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు. ఇవన్నీ తెలిసిన విద్యాధికారులు, ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉంది అన్నారు.

అంతేకాకుండా ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ రంగంలో విద్యను సెక్షన్ల వారిగా, స్పార్క్ బ్యాచిలని, స్పెషల్ బ్యాచిలని ఇలా విభజించి బోధన చేస్తున్నారు. ఇప్పటికే విద్య మొత్తం పేద, మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. కాబట్టి అందరికీ విద్య అందాలంటే పోరాటం ఒకటే మార్గమని పిలుపునిచ్చారు. అందరికీ సమాన విద్య అవకాశాలు అందాలన్నారు. దాని కోసమై పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు బలోపేతం చేయాలని, విద్యార్థులతో మమేకమై విద్యార్థి లోకాన్ని చైతన్యం చేసి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించాలన్నారు. దానికి పోరాటం ఒక్కటే ఏకైక మార్గమని పిలుపునిచ్చారు. అందుకే విద్యార్థులను పోరుమార్గం పట్టించాలన్నారు. ప్రభుత్వం విద్యాధికారుల మెడలు వంచి



విద్యారంగ సమస్యలు పరిష్కరించుకుందాం అని పిలుపునిచ్చారు.

### రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు

1) ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం..
2) విద్యా ప్రవేటికరణను, కార్పొరేటికరణను, కాషాయికరణను, వ్యాపారీకరణను పూర్తిగా వ్యతిరేకిద్దాం.. పోరాటాలు నిర్వహిద్దాం..
3) ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.
4) అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం..
5) కామన్ ఫీజు విధానానికై పోరాడుదాం..
6) కామన్ విద్యావిధానానికై ఉద్యమిద్దాం..
7) గుర్తింపు లేనటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలి..
8) విద్యారంగా సమస్యల పరిష్కారంకై రాష్ట్రవ్యాప్త విద్యార్థి పోరుబాట పడదాం..

ఈ సమావేశంలో పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బొల్గూరి అనిల్ కుమార్, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎన్.బాలరాజు, కామ్రేడ్ నవీన్ కుమార్, కామ్రేడ్ పరుశురాం, కామ్రేడ్ వర్కటపు సైదులు, విజయ్ కుమార్, ఉపేందర్, జయరాజు, రవీందర్, వినీత్ కుమార్, శివ, సునీత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## మోత్కూరులో ఘనంగా రాహుల్ గాంధీ ఘనంగా జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** లోక్ సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మోత్కూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, మహిళా కాంగ్రెస్ మండల , పట్టణ v అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎం. డి. ఆయాజ్ , సోషల్ మీడియా ఇంచార్జులు పాలోజు శేఖరా చారి, బందేలా రవి, స్థానిక నాయకులు గుండు శ్రీను నేత, పల్లపు సమ్మయ్య, అన్నెపు నర్సింహ్మా, మర్రిపల్లి యాదయ్య, ఎడ్ల భగవంత్, బత్తిని ధర్మయ్య, ఎర్రబెల్లి యాదయ్య, లెంకల వేణు, పోలినేని స్వామి రాయుడు, కోమటి జనార్ధన్, గొలుసుల దుర్గయ్య, గుండా రాములు, కూరెళ్ళ ఉప్పలయ్య, మెంట నాగేష్, ఉయ్యాల అంజయ్య, కళ్లెం నర్సింహ్మా, కురుమేటి విక్రమ్, చల్ల యాదయ్య, రాచకొండ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలి

**- కానుగంటీ శ్రీశైలం**

**యాదాద్రి, జూన్ 19 (వార్తా వేదిక సూర్య):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అదేశానుసారం రామన్నపేట మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యం తో వలిగొండ మండలం పాథమిక పాఠశాల విద్యార్థులతో అందరూ బడిలో పిల్లలను చేర్పించాలని ,బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బడి ఈడు పిల్లలు బడిలోనే చేర్పించాలని, బాల్యవివాహాలను నిర్మూలించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా అడ్మిషన్ పొందాలని, 2023 సంవత్సరం లో మూతపడా పాఠశాలను ను 2024 ప్రారంభించారు కాబట్టి ,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్యారా లిగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం అన్నారు ,ఆయన



పాఠశాలను సందర్శించిన అనంతరం అప్పుడు 6 గురు విద్యార్థులను జూన్ 12 పాఠశాలలు మరో 14 మంది విద్యార్థులు ను బడి బాట కార్యక్రమం బడిలో చేర్పించామనీ అని హెచ్ ఏం చెప్పరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు టీచర్లు విద్యార్థులు పాల్గొనగా పిల్లలకు 100, 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రమేష తదితరులు పాల్గొన్నారు

## నీటి కాలువల పనులను పరిశీలించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్


**సికింద్రాబాద్, 19 జూన్ (వార్త వేదిక సూర్య):**
మోండా మార్కెట్ డివిజన్ సజ్జన్ లాల్ స్ట్రీట్ లో జరుగుతున్న నీటి కాలువల పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు



ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు ఆమె వెంట స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు

## పేదల వైద్య సేవలకు సహకారం : పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, 19 జూన్ (వార్త వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ నగర్ నివాసి మైత్రి చేతన్ కార్తీక్ అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అతని వైద్య చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాన్ని సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన



భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని, సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలకు సితాఫల మండీలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పద్మారావు గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు బెజ్జంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు






# పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- వాసాలమర్రి గ్రామస్తులను మోసం చేసిన కెసిఆర్
- ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి,జూన్ 19 (వార్త వేదిక సూర్య):**
పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చాలనే ఆశయంతో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రోజు తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణి కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి అర్హులకు ఇండ్ల పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు వాసాలమర్రి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని దానికి అనుగుణంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి అర్హులైన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారి చిరకాల చిన్న కోరిక ఇల్లు కట్టుకోవాలని కోరికతో ఉన్నట్టువంటి నిరుపేదలు ఎంతమంది ఉన్నా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ఆశయంతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాసాలమర్రి గ్రామంలో మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి పత్రం , ఒక లక్ష రూపాయల చెక్కును మంత్రి అందజేశారు. ఆనాటి పాలనలో వాసాలమర్రిని అభివృద్ధి చేస్తామని చెప్పి చేయలేక పోయిన అభివృద్ధి పనులను ఇందిరమ్మ హయాంలో వాసాలమర్రి గ్రామంలో ఉన్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. పేదవారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ప్రతి పేదవారికి 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం, పేదవారికి జబ్బు వస్తే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు నాణ్యమైన వైద్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవారు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పము తో ప్రభుత్వం ప్రతి పేదవానికి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెస్ చార్జీలు 40 శాతం పెంచడం జరిగిందని, ఆడపిల్లలకు కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి పేద వారి కళ నెరవేరాలని నాలుగున్నర లక్షల ఇల్లు మొదట విడుదల ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి 4 విడతలుగా మొదటిగా పునాది వేయడంతో లక్ష రూపాయలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, స్లాబ్ లెవల్ కట్టడం లోపే మరో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని, స్లాబ్ వేయడంతోనే రెండు లక్షలు జమ చేయడం జరుగుతుందని, ఇల్లు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల వరకు ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా ఇవ్వడం జరుగుతుందన్నారు . ధరణి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం కానందున, ప్రభుత్వం ప్రతి రైతుకు న్యాయం చేయాలనే ఆలోచనలతో కొత్త చట్టం భూభారతి 2025 ద్వారా ప్రతి పేద వారి భూ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. భూభారతి చట్టం ప్రతి పేదవారి ఇంటికి చుట్టం అని అన్నారు. రెండు విడతలలో పైలెట్ ప్రాజెక్టుగా రెండు మండలాలలో చేసి మూడవ విడతగా జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ



అధికారులు మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తున్నారని తెలిపారు. మండలాలలో సర్వేయర్లు తక్కువ ఉన్నందున ప్రభుత్వం ఒక పటిష్టమైన వ్యవస్థ చేయాలనే ఆలోచనలతో సర్వేయర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పేదవారికి ఏ ఆపద వచ్చిన ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయడం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు.

అనంతరం మంత్రి భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన గ్రామంలో పూర్తి కావస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు.

ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల నెరవేర్చాలని ఆకాంక్షతో ప్రభుత్వం వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని అర్హులందరికీ ఇండ్లు కట్టించాలని గొప్ప ఆలోచన చేసి వాసాలమర్రి గ్రామంలో అర్హులకు ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.

వాసాలమర్రి గ్రామంలో ఇండ్లు లేని వారికి అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేసుకుంటూ ప్రభుత్వం అన్ని విధాలుగా సంక్షేమంలో ముందుకు పోతుందన్నారు. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళలకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలనే దృడ సంకల్పంతో ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో అర్హులైన పేదవారికి ఇండ్ల పత్రాలు పంపిణీ చేయడం ప్రజా పాలనకు ఒక నిదర్శనం అని అన్నారు. ధనిక, పేద కుటుంబానికి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు పెట్టుకోకపోతే వారి చేత దరఖాస్తు పెట్టించి ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టుకునేలా చూడాలన్నారు. ప్రతి పేద వారు కడుపునిండా అన్నం తినాలని కోరికతో ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వానాకాలం



పంట సాగు కింద రైతు భరోసా కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు ప్రజలకు ఒక గొప్ప వరంగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రైతుల పంట సాగుకు రైతన్న సాగు నీరు కోసం ప్రభుత్వం ఆలేరు రైతుల కోసం ఎన్నో నిధులు మంజూరి చేయడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు మూడు నెలల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టడం పూర్తి చేసుకొని తోరణాలు కట్టి ఒక పండుగ వాతావరణంతో ఇందిరమ్మ ఇంట్లోకి వెళ్లాలన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ అర్హులైన పేద వారందరికీ పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల చొప్పున నాలుగు విడతలుగా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల సహాయం పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ బందు శోభారాణి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చైతన్య మహేందర్ రెడ్డి, రేఖ బాబురావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

**కామ్రేడ్ భూపాల్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి, జూన్ 19 (వార్త వేదిక సూర్య):**
జూలై 09 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ భూపాల్ గారు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున స్థానిక జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యుల సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ గారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు లేబర్ కోడ్ల ద్వారా కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేశారని విమర్శించారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుం



దని తెలియజేశారు. మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. కావున కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 09 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా , గొరిగే సోములు ,జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, పోతరాజు జహంగీర్ , మొరిగాడి రమేష్, దేవేందర్ రెడ్డి, రాధారపు మల్లేష్, నాయకులు తూటి వెంకటేష్ , వడ్డేపల్లి యాదగిరి , మునీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలి

**- ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**యాదాద్రి భువనగిరి, జూన్ 19 (వార్త వేదిక సూర్య):**
సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 16 గ్రంథాలయాలు ఉన్నాయి, ఈ గ్రంథాలయాల్లో 23 పోస్టులకు గాను కేవలం ఐదు పోస్టులు భర్తీ కాగా 18 స్థానాలు ఖాళీగా ఉన్నాయని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రంథాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది అని చాలాచోట్ల గ్రంథాలయాలను అవుట్సోర్సింగ్ వారు నిర్వహిస్తున్నారు అని గ్రేడ్ 3 లైబ్రేరియన్ పోస్టులు 14 గాను 11 ఖాళీలు ఉన్నాయని వారు అన్నారు. ఈ స్థితిలో గ్రంథాలయాలను మెరుగుపరచడం సాధ్యం కాదని గత టీఆర్ఎస్ పరిపాలనలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కూడా ఇదే దుస్థితి కొనసాగుతుందని దీనికి ప్రధాన



కారణం సకాలంలో నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వివరించడమే అని వారు అన్నారు. చాలామంది నిరుద్యోగులు గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు కానీ సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న స్థితి ఉన్నది జిల్లా కేంద్రం గ్రంథాలయంలో సౌకర్యవంతమైన కుర్చీలు లేక పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు జిల్లా గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీని అందుబాటులో ఉంచాలని వారు కోరారు. అదేవిధంగా జిల్లా



వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను అధునాతనమైన పద్ధతిలో తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు గ్రంథాలయాల్లో ఉన్న సమస్యలపై సిపిఎం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి వినతులు అందజేస్తామని వారు తెలిపారు.

వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బోలగాని జయ రాములు, మద్దెపురం రాజు, గడ్డం వెంకటేష్, నాయకులు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, వడ్డేబోయిన వెంకటేష్, లావుడియా రాజు, ప్రకాష్, ఓవల్దాస్ అంజయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సుహాస్, కీర్తి సురేష్ ఉప్పు కప్పురంబు ట్రెయిలర్ లాంచ్

భారతదేశపు అత్యంత ప్రియమైన వినోదాల గమ్యస్థానం, ప్రైమ్ వీడియో ఈరోజు తన రెండవ తెలుగు ఒరిజినల్ చిత్రము, నిరంకుశాధికార ప్రభుత్వము ద్వారా మరణించినవారి సంఖ్య పెరిగిపోయిన కారణముతో శ్మశానములో చోటు తక్కువ అయిన ఒక దక్షిణభారత పల్లెటూరులో చిత్రీకరించబడిన వ్యంగ్య హాస్యభరిత చిత్రము, ఉప్పు కప్పురంబు యొక్క ట్రెయిలర్ ను విడుదల చేసింది. ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై లి. బ్యానర్ పై రాధిక లావూ నిర్మించిన మరియు అని. ఐ.వి. శశి,, దర్శకత్వం వహించిన మరియు వసంత్ మరింగంటి రచించిన ఈ రాబోయే చిత్రములో సుహాస్ మరియు జాతీయ అవార్డు-గెలుచుకున్న నటి కీర్తి సురేష్ ప్రధానపాత్రలు పోషించగా, బాబు మోహన్, శత్రు, మరియు తాళ్ళూరి రామేశ్వరి ఇతర కీలక పాత్రలలో నటించారు. ఉప్పు కప్పురంబు చిత్రము భారతదేశము మరియు ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు మరియు భూభాగాలలో జులై 4న ప్రైమ్ వీడియో పై ప్రీమియర్ గా ప్రత్యేక ప్రసారానికి సిద్ధంగా ఉంది మరియు తెలుగు భాషలో మరియు హింది, తమిళం, మళయాళం మరియు కన్నడ భాషలలో డబ్బింగ్ మరియు ఇంగ్లీష్ తో కలిపి 12 భాషలలో సబ్?టైటిల్స్ తో ప్రసారం అవుతుంది. 1990 ప్రారంభములో సెట్ చేయబడిన ఈ చిత్ర కథ, చిట్టి జయపురం అనే పల్లెటూరిలో ప్రారంభం అవుతుంది.



ఈ పల్లెటూరు ఒక చిత్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉంటుంది: ఈ ఊరిలో మరణించినవారిని పూడ్చిపెట్టటానికి చోటు లేదు. కొత్తగా నియమించబడిన, ఆదర్శవంతురాలైన గ్రామాధికారి, అపూర్వ (కీర్తి సురేష్) పదవి చేపట్టినప్పుడు ఒక మహిళ అధికారములో ఉండడం జీర్ణించుకోలేని స్థానికులు ఆమెను అపహాస్యం చేస్తూ ఉంటారు. సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించుకున్న ఆమె, ఆ ఊరి కాటికాపరి అయిన చిన్న (సుహాస్) సహాయం కోరుతుంది. కాని వీరి ఉద్దేశాలు ఊరిలో గందరగోళాన్ని రేకెత్తిస్తాయి. శ్మశానములో స్లాట్ బుక్ చేసుకోవడానికి లక్కీ డ్రా నుండి పెరుగుతున్న గ్రామీణ నాటకము వరకు, ఈ ట్రెయిలర్ చమత్కారం, హాస్యం మరియు భావోద్వేగాల రోలర్ కోస్టర్ ను అందిస్తుంది.

ఈ ట్రెయిలర్ సామాజిక వ్యంగ్యముతో ఊహించని గందరగోళాన్ని సృష్టించే ఒక ప్రపంచములోకి తొంగి చూస్తుంది.

# సోలోబాయ్ ట్రైలర్ లాంచ్



సెవెన్ హిల్స్ బ్యానర్ పై వేణుదారి బేబీ నేహశ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా నటిస్తుండగా పసుపులేటి రమ్య, శ్వేత అవస్తి తనతో జంటగా నటించారు. పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రం ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజిని వర్మ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి త్రిలోక్ సిద్దు సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా జుడా సంధ్య చిత్రానికి సంగీతం అందించారు. జులై 4వ తేదీన వెండి ధరపై ప్రేక్షకులను పలకరించనున్న సందర్భంగా చిత్ర బృందం ట్రైలర్ విడుదల చేయడం జరిగింది. అయితే ఇటీవలే భారతదేశ రక్షణాదనం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన తెలుగు జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మురళి నాయక్ తల్లిదండ్రులు మాట్లాడుతూ... "మేము ఎంతో పేద కుటుంబం నుండి వచ్చాము. మాకు ఉన్న ఒక్క కొడుకు దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. మా కొడుకు ఈరోజు మాకు దూరమైనప్పటికీ గౌతమ్ లాంటి మరొక కొడుకు మాకు దొరికాడు అనుకుంటాము. గౌతమ్ మాట్లాడుతుంటే మా అబ్బాయి మాట్లాడుతున్నట్లే ఉంది. అందుకే నేడు వేరే పని ఉన్నా కూడా కేవలం ఈ చిత్రం కోసం వచ్చాము. గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తూ రాబోతున్న ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాము" అన్నారు.

# 'కుబేర' చేయడానికి గట్స్ కావాలి- నాగార్జున

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి ఎస్విసిఎల్ఎల్పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కింగ్ నాగార్జున విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**కుబేర లాంటి మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ చేయడానికి కారణం ?**

మంచి కథలు రావాలంటే స్టార్స్ కలిసి పనిచేయాలి. ఇంతకు ముందు కూడా నేను చాలా సినిమాలు చేశాను. నాన్న(ఏఎన్ఆర్) ఎన్టీఆర్ గారు, కృష్ణ గారు, శోభన్ బాబు గారు.. ఇలా అంతమంది కలిసి ఎన్నో సినిమాలు చేశారు. శేఖర్ కమ్ములతో వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. ఆనంద్ దగ్గర నుంచి ఆయన సినిమాలు గురించి మనందరికీ తెలుసు. ఆయన సినిమాలు నాకు బాగా ఇష్టం. ఆయన కథల్లో సోషల్ రెలివెంట్ పాయింట్ ఉంటుంది. మిగతావన్నీ కూడా కమర్షియల్ గానే ఉంటాయి. అద్భుతమైన పాటలు ఉంటాయి.

**కుబేరలో ఉన్న యూనిక్ పాయింట్ ఏమిటి ?**

కుబేరలో చాలా మంచి యూనిక్ పాయింట్ ఉంది. ఇప్పుడున్న సొసైటీకి ఆ పాయింట్ చాలా రిలెవెంట్. శేఖర్ గారికి ఈ పాయింట్ మైండ్ లో ఎప్పటినుంచో ఉంది. ఈ సినిమాల్లో మంచోళ్ళు ఉన్నారు. చెడ్డోళ్ళు ఉన్నారు. అల్ట్రారిచ్, మిడిల్ క్లాస్, బిలో పావర్టీ లైన్.. ఇలా మూడు సొసైటీల మధ్య క్లాష్ ఈ సినిమాలో ఉంటుంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

నాది మిడిల్ క్లాస్ క్యారెక్టర్ సిబిఐ ఆఫీసర్ క్యారెక్టర్లో కనిపిస్తాను. మంచి చేయాలా? చెడు చేయాలా? అనే సంఘర్షణ మధ్య ఆ క్యారెక్టర్ ఉంటుంది. నా క్యారెక్టర్లో చాలా షేడ్స్ వుంటాయి. శేఖర్ నా క్యారెక్టర్ ని చాలా అద్భుతంగా రాశారు. షటిల్ పెర్ఫార్మన్స్కి మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్. ఇందులో చాలా అద్భుతమైన ఇన్సిడెంట్స్ ఉంటాయి. అవన్నీ కూడా రియల్ లైఫ్ కి రిలేటెడ్ గా ఉంటాయి. ధనుష్ తన పాత్రలో ఒదిగిపోయాడు. అద్భుతంగా చేశాడు.

**శేఖర్ మీ ఇమేజ్కి తగ్గట్టు స్క్రిప్ట్ లో ఏమైనా మార్పులు చేశారా ?**

లేదండి. ఆయన ఏమనుకున్నారో అదే చేశారు. నేను కూడా ఎలాంటి మార్పులు అడగలేదు. మారిస్తే చెడిపోతుంది.

**మీ ఫ్యామిలీలో దాదాపుగా అందరూ శేఖర్ కమ్ములతో చేశారు కదా.. ఆయన స్టైల్ గురించి ముందుగా ఎవరినైనా అడిగారా?**

చైతన్యని అడిగాను. 'ఆయన వర్కింగ్ స్టైల్ చాలా బాగుంటుంది. మీరు సినిమా అంతా ఎంజాయ్ చేస్తారని' చెప్పాడు

**ఇప్పుడు వరకు మీరు చేసిన క్యారెక్టర్ అన్నిటిలో కుబేరలో క్యారెక్టర్ డిఫరెంట్ గా ఉంటుందా?**

ఈ సినిమా కథ డిఫరెంట్. నా బాడీ లాంగ్వేజ్, మాట తీరు, రియాక్షన్... అవన్నీ కూడా కొత్తగా ఉంటాయి. శేఖర్ కమ్ముల స్టైల్లో ఉంటాయి. సినిమాని దాదాపుగా రియల్ లొకేషన్స్ లోనే షూట్ చేశాం. తిరుపతి, ముంబై, గోవా, బ్యాంకాక్ ఇలా అన్ని బిగ్ రియల్ లొకేషన్స్ లో వర్క్ చేసాం.

**రష్మిక మందన క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

తన క్యారెక్టర్ చాలా ఎంటర్టైనింగ్గా ఉంటుంది. తను చాలా అద్భుతంగా చేసింది. సినిమా చూసి నువ్వే స్టార్ అని చెప్పాను. ఆ కథలో చాలా రిప్రెషన్ క్యారెక్టర్ అది.

**కుబేర నిర్మాతల గురించి?**

సునీల్ నారంగ్, పుష్కర రామ్మోహన్ గారు ఒక పెద్ద సినిమా చేయాలనుకున్నారు. తెలుగు, తమిళ్.. పాన్ ఇండియా స్థాయిలో ఈ ప్రాజెక్టుని చేయడం జరిగింది. చాలా పాషన్ తో సినిమా తీశారు. డైరెక్టర్ శేఖర్ కమ్ములకి కావాల్సినది ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఇచ్చారు. సినిమా చాలా అద్భుతమైన క్వాలిటీతో వచ్చింది.

# పెద్ది నుంచి రామ్ బుజ్జిగా దివ్యేందు శర్మ స్పెషల్ బర్త్ డే పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



ఈ చిత్రంలో మీర్జాపూర్' సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. ఈ రోజు మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో 'రామ్ బుజ్జి' అనే ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు దివ్యేందు శర్మ. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్ లో కనిపించి దివ్యేందు శర్మ పోస్టర్ అదిరిపోయింది. దివ్యేందు శర్మను 'రామ్ బుజ్జి'గా పరిచియం చేసిన పోస్టర్ కి సోషల్ మీడియాలో ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. పెద్దిలో 'రామ్ బుజ్జి' క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుండబోతోంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్-బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్గా వుండబోతోంది.

# మాళవిక మోహనన్ రాజా సాబ్తో గ్రాండ్ ఎంట్రీ

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్ గా రిలీజైన ఈ సినిమా టీజర్ లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. "రాజా సాబ్" టీజర్ కు మాళవిక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న నేపథ్యంలో మాళవిక మోహనన్ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. "రాజా సాబ్" టీజర్ కు వస్తున్న రెస్పాన్స్ తో హ్యాపీగా ఫీలవుతున్నట్లు ఆమె తెలిపింది. ప్రభాస్ ను ఫస్ట్ టైమ్ సెట్స్ లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్ గా తాను ఫీలైనట్లు మాళవిక తెలిపింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని ఆమె పేర్కొంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# తెలుగు సినిమా ప్రేక్షకులకి నమస్సులు



గత కొద్ది కాలంగా విష్ణు మంచు కథానాయకుడిగా నటించిన 'కన్నప్ప' చిత్రం మీద జరుగుతున్న దుష్ప్ర చారాన్ని చూసి సినిమాకి మాటల రచయితగా పనిచేసిన నా మనసుకి ఆవేదన కలిగి, కొన్ని విషయాలు మీతో చెప్పదల్చుకున్నాను. నా పేరు ఆకెళ్ళ శివప్రసాద్, బ్రాహ్మణుడిని. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ ముకేష్ కుమార్ సింగ్ గారు కూడా ఉత్తర భారత దేశానికి చెందిన బ్రాహ్మణులు. టీవీ సీరియల్గా మహాభారతాన్ని అత్యద్భుతంగా తీసిన దర్శకులు. ఈ చిత్రంలో బ్రాహ్మణులని గానీ, ఏ ఇతర కులాల వారిని గానీ కించపరచలేదు. అలాగే ఇదివరకు కన్నప్ప చరిత్ర మీద వచ్చిన చిత్రాలలో కన్నడ కంఠీరవ శ్రీ రాజ కుమార్ గారు నటించిన 'శ్రీ కాళహస్తి మహత్యం', శ్రీ కృష్ణంరాజు గారు నటించిన 'భక్త కన్నప్ప' చిత్రాలలో గుడిలో ప్రధాన పూజారి మహదేవ శాస్త్రి పాత్రను (మొదటి చిత్రంలో శ్రీ ముదిగొండ లింగమూర్తి గారు, రెండవ దాంట్లో శ్రీ రావు గోపాల రావు గారు పోషించారు) గుడిలో దేవుడి నగలు తీసుకెళ్ళి తన ఉంపుడుగత్తెకు ఇచ్చినట్టుగా చూపించారు. కానీ కన్నప్ప చిత్రంలో కథానాయకుడిగా నటించడమే గాక, కథా రచన చేసిన శ్రీ విష్ణు మంచు గారు... ధూర్జటి 16వ శతాబ్దంలో రచించిన శ్రీ కాళహస్తి మహత్యం గ్రంథం ఆధారంగా, శ్రీ మోహన్ బాబు గారు పోషించిన మహదేవ శాస్త్రి పాత్రని మహా శివ భక్తుడి పాత్రగా చాలా ఉన్నతంగా తీర్చిదిద్దారు. రేపు సినిమా చూశాక, ప్రేక్షకులందరికీ ఆ విషయం అర్థమవుతుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**